## ఘనంగా గోరింటాకు పండుగ వేడుకలు





(జిందగీ 9 న్యూస్) : జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో శనివారం రోజున ఘనంగా గోరింటాకు పండుగ నిర్వహించారు. ఆషాడ మాసంలో వచ్చే సీజనల్ అంటువ్యాధులను నివారించడానికి శరీరంలలో ఉండే ఉష్ణాన్ని సమతుల్యం చేయడానికి గోరింటాకు ఎంతగానో ఉపయోగపడుతుందని గర్రెపల్లి నిరూపారాణి తమ అభిప్రాయాన్ని వెలుబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఆవాల రాజిరెడ్డి, ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, పాఠశాల మాతాజీలు, పేరెంట్స్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన పల్లవి స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షులు.





కరీంనగర్, ఆగస్ట్ 3 (జిందగీ నైన్ న్యూస్): మండ అనుశ్రీ 13 వ జన్మదినాన్ని పురస్కరించుకొని స్వచ్ఛందంగా రక్తదానం చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్న పల్లవి స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షులు మండ సతీష్ గౌడ్ ,ఓజ్జ రంజిత్ కుమార్.ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు పల్లవి స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షులు మండ సతీష్ గౌడ్ ఎల్లవేళలా ముందుంటారు. శుక్రవారం రోజున తన కుమార్తె మండ అనుశ్రీ గౌడ్ 13వ జన్మదినాన్ని పురస్కరించుకొని కేకులు మరియు బర్త్ డే దావతులను పక్కన పెట్టి నిరుపేదలకు సేవ చేసే ఆలోచనలో భాగంగా అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమని ఫోన్ కాల్ రాగానే మండ సతీష్, వారి కుటుంబ సభ్యులు వెంటనే స్పందించి కరీంనగర్ కోర్టు చౌరస్తాకి దగ్గరలో ఉన్న జీవనాధార బ్లాడ్ బ్యాంకులో పల్లవి స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షులు మండ సతీష్ గౌడ్ , ఓజ్జరంజిత్ కుమార్ స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో పల్లవి స్వచ్ఛంద సేవా సంస్థ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వొడ్నాల రాజు, సంస్థ సభ్యులు కొలిపాక శ్రీనివాస్, మండ సతీష్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేరళ వరద బాధితులను ఆదుకోవాలి.జాతీయ విపత్తుగా ప్రకటించాలి : సీపీఐ



(జిందగీ నైన్ న్యూస్):కేరళ రాష్ట్రం వయనాడులో సోమవారం అర్ధరాత్రి వర్షం చేసిన ప్రళయ నాదానికి ఊళ్ళకు ఊర్లు స్మశానాలు అయ్యాయని, కొండలు అమాంతం వచ్చి ఇళ్లను కబళించాయని వందలాదిమంది చనిపోయారని,ఈ విపత్తు నుండి క్షతగాత్రులను, ప్రజలను కాపాడాలని, బాధితులను అన్ని విధాల ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రోజున కేరళ వరద బాధితుల సహాయార్థం జమ్మికుంటలో విరాళాల సేకరించి వాసుదేవా రెడ్డి మాట్లాడారు.జడివానకు ముంచెత్తిన వరదలకు తోడు కొండచారియలు విరిగిపడి కేరళ రాష్ట్రం వాయనాడు జిల్లా బిక్కుబిక్కుమంటూ వనిగిపోయిందని, ఇప్పటివరకు 300 మంది మరణించారని, అనేకమంది గల్లంతయ్యారని సహాయక చర్యలు అక్కడి ప్రభుత్వం ముమ్మరం చేసిందని గుర్తు చేశారు. 50 శిబిరాల్లో 10,000 మంది బాధితులకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. ఇలాంటి విపత్తు సంభవించిన సమయంలో కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతనుండి తప్పుకొని రాజకీయాలు మాట్లాడడం సరికాదు అన్నారు. యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన ఈ ప్రకృతి విలయం మాటలకందని మహా విషాదం అన్నారు. వందలాది మంది నిద్రలోనే సమాధి అయ్యారని, మరెందరో గల్లంతయ్యారన్నారు. వందల ఇల్లు పేక మేడల కూలిపోయాయన్నారు. శిథిలాల కింద ఉండి వినిపించే ఆర్తనాదాలు హృదయాన్ని మెలివేస్తూనే ఉంటాయన్నారు. మరు భూమిని తలపిస్తున్న వైనాడు గ్రామాల్లో సైన్యం బాధితులకు బాసటగా నిలిచిందన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్రం ఉదారంగా సహాయం చేయాలని వాసుదేవరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, నాయకులు జక్కుల రమేష్,చెల్పూరి రాములు, జక్కుల రమేష్, వడ్లూరి కిషోర్, కన్నం సదానందం, సిరికొండ పోచయ్య, చల్ల సంపత్, ప్రశాంత్, రాజేందర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేశవాపూర్ గ్రామంలో వైద్య శిబిరం




(జిందగీ నైన్ న్యూస్) : జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవాపూర్ గ్రామంలో గల ప్రజలకు వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది శనివారం రోజున హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. గ్రామంలో గల ప్రజలకు(64 మంది) ఆరోగ్య పరీక్షలు మరియు ఎన్ సి డి పరీక్షలు నిర్వహించడంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత సీజనల్ డిసీజెస్ (వర్షాకాలంలో సంభవించే వ్యాధుల) మీద డ్రై డే మీద అవగాహన కల్పించారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మందులు ఇవ్వడం జరిగింది.
ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సంధ్యారాణి, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్వైజర్స్ అరుణ, సదానందం వైద్య సిబ్బంది సరళ,రమాదేవి మరియు ఆశా కార్యకర్తలు స్వప్న, రమాదేవి, శైలజ తదితరులు పాల్గొన్నారు

## Top News లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్

పెద్దపల్లి జిల్లా,అగస్టు 03 : పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని తహసిల్దార్ కార్యాలయంలో శనివారం రోజున మందమర్రికి చెందిన కాడం తిరుపతి అనే రైతు నుండి కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ జాహిద్ పాషా, వీఆర్ఏ మల్లేశం కుమారుడు దాసరి విష్ణు, డ్రైవర్ అంజాద్ లు పదివేల రూపాయల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు .కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని పందిళ్ళ గ్రామ శివారు లోని సర్వే నంబర్ 645/a లో 28 గుంటల భూమి కాడం మల్లయ్య పేరిట అన్ని ధ్రువపత్రాలు ఉన్నా కొందరు వ్యక్తులు కబ్జాకు పాల్పడడంతో వివాదం నెలకొంది.పెండింగ్ మోటేషన్ కోసం ఎన్నోసార్లు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ మల్లయ్య కుమారుడు తిరుపతి తిరిగిన రెవెన్యూ అధికారులు స్పందించక పోవడంతో జిల్లా అధికారు లను కలవగా గత నెల 23న మోటేషన్ పూర్తయింది.గతంలో పలుమార్లు వీఆర్ ఏ మల్లేశం కుమారుడు విష్ణు కు ఫోన్ పే ద్వారా 15 వేల రూపాయలను తీసుకున్నారని, మరికొంత నగదు కావాలని తిరుపతిని రెవెన్యూ అధికారులు ఇబ్బందులకు గురి చేయగా ఏసీబీ అధికారులను సంప్రదించారని తెలిపారు.ఈ మేరకు శనివారం రోజున తిరుపతి నుండి నగదు తీసుకుంటుండగా తాసిల్దార్ పాషా, వీఆర్ఏ మల్లేశం కుమారుడు విష్ణు, డ్రైవర్ అంజాద్ లను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.తనిఖీల్లో ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి, సిఐ కృష్ణకుమార్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు...

